
నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
22ND ANNIVERSARY
గురువారం 13-08-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 126 రూ॥ 6.00

# పిరాయింపు దారులే ప్రచార కర్తలు!?




## కారుకు బలంగా కలిసి వస్తున్న కాలం






- కమలం బాట పట్టలేరు..జనం ముందుకు రాలేరు.
- చేజేతులా రాజకీయం సర్వ నాశనం చేసుకున్నారు.
- త్రిశంకు స్వర్గంలో పిరాయింపు ఎమ్మెల్యేలు!
- తొందర పడి కండువా మార్చుకున్నాం
- కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయాం.
- కారెక్కలేక, కాంగ్రెస్ లో ఇమడలేక సతమతమౌతున్నాం

- కులం చెడినా సుఖం దక్కలేదన్న సామెత ను నిజం చేశారు
- ఆశల పల్లకి ఎక్కి ఊరేగారు..ఉట్టి తెగిపోయి కింద పడ్డారు.
- ప్రజల కోసమని వెళ్లారు.. ప్రజలకు సమాధానం చెప్పలేని స్థితి కి నెట్టేయబడ్డారు!
- కాంగ్రెస్ మాటలు విని కేసీఆర్ ను మోసం చేశారు.
- కండవా మార్చుకొని కాంగ్రెస్ కు జై కొట్టారు.
- కండవా మార్చినా కాలం కలిసిరాలేదు!
- ప్రభుత్వపెద్దలు కనికరించింది లేదు.
- పార్టీ మారిన నాడు చెప్పినవి ప్రభుత్వ పెద్దలకు గుర్తు లేదు.
- పిరాయింపు ఎమ్మెల్యే లకు విలువ లేదు నిధులు లేవు.
- పార్టీ మారి చులకన అయినా నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని ఆశపడ్డారు.

- రెంటికి చెడ్డ రేవడి గా మిగిలిపోయాయారు.
- చేజేతులా తమ రాజకీయ జీవితాన్ని తుంచేసుకున్నారు.
- పార్టీ మారి పొరపాటు చేశామన్న పోచారం.
- కేసీఆర్ ను మోసం చేసి తగిన శాస్తి అనుభవిస్తున్నాం.
- ప్రజాప్రభుత్వం పరువు తీసిన పోచారం.
- పార్టీ మారినా పట్టుమని పది కోట్లు కూడా నిధులు ఇవ్వలేదన్న దానం.
- దిక్కులేని పక్షులమయ్యామని కాంగ్రెస్ మీద అక్రోశం.
- కాంగ్రెస్ లో కలవరం. గులాబీ లో కథనోత్సాహమ్.
- కార్ స్పీడ్ కు పిరాయింపు ఎమ్మెల్యే లే కొత్త ఇందనం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

హైదరాబాద్, నేటిధాత్రి:

భూమి గుండ్రంగా వుంటుందనేది రాజకీయాల్లో పదే పదే రుజువౌతుంటుంది. చెరపకురా చెడేవు అని చిలకకు చెప్పినట్లు చెప్పినా ఆనాడు వినలేదు. ఇప్పుడు నేను తప్పు చేశాను. కేసిఆర్‌ను మోసం చేశారు. దుర్మార్గుల మాటలు విని కారు దిగాను. ఆనాడు చెప్పింది వేరు. ఆచరిస్తున్నది వేరు. నియోజకవర్గం అభివృద్ధి కావాలనుకున్నారు. కేసిఆర్ మాత్రమే అభివృద్ధి ప్రదాత. కేసిఆర్ మాత్రమే తెలంగాణను అభివృద్ధి చేయగలరు. ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు. సీనియర్ నాయకుడు, మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి. మూడేళ్ల తర్వాత తాను చేసిన నిర్వాకమేమిటో తెలిసింది. దాంతో ఆయన పార్టీ మారినందుకు క్షమాపణలు చెబుతున్నారు. కేసిఆర్‌ను మోసం చేసిందుకు పశ్చాత్తాపడుతున్నానన్నారు. ఈ ఒక్క మాట చాలు. బిఆర్‌ఎస్ పార్టీ ప్రచారానికి అనిపిస్తోంది. ఎందుకంటే పోచారం శ్రీనివాస్‌రెడ్డికి 2014 లో వ్యవసాయ శాఖను ఇచ్చి మంత్రిని చేశారు. 2018లో గెలిచిన తర్వాత ఏకంగా స్పీకర్‌ను చేశారు. అయినా ఆయనకు పదవులు మీద మక్కువ తగ్గలేదు. పార్టీమారితో పదవి వస్తుందని ఆశ పడ్డారు. కాంగ్రెస్ మాయ పడ్డారు. ఈ వయసులో రాజకీయ హీనుడుగా మిగిలిపోయారు. కాని ఒక్క మంచి పని చేశారు. ఇప్పటికైనా కళ్లు తెరిచారు. నిజం మాట్లాడారు. కేసిఆర్ పాలన లేని తెలంగాణ ఎలా వుందో ప్రజలకు అర్ధమయ్యేలా చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత అత్యంత ప్రాధాన్యతనిచ్చిన నేతలు కొంత మంది గత ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఓడిపోయిన తర్వాత కారు దిగారు. అలాంటి వారిలో ముందు వరుసలో వున్న దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి వున్నారు. బాన్సువాడ చౌరస్తాలో ఎన్నికల ముందు సిఎం. రేవంత్ రెడ్డి అనేక ఆరోపణలు పోచారం మీద చేశారు. కాని బాన్సువాడలో కారు గుర్తు మీద పోచారం శ్రీనివాస్‌రెడ్డి గెలిచారు. అయినా ఆయన పార్టీ కండువా మార్చుకున్నారు. ఇప్పటికీ తాను పశ్చాత్తాప పడుతున్నానని అంటున్నారే గాని, పదవికి ఎక్కడ ఎసరొస్తుందో అని భయపడుతున్నారు. నిజాన్ని దాచేస్తున్నారు. తాను కప్పుకున్నది కాంగ్రెస్ కండువా కాదని బుకాయిస్తున్నారు. జాతీయ జెండా కండువా కప్పుకున్నానని అంటున్నారు. ఇక భవిష్యత్తులో రాజకీయాలు వుండవని తెలిసినా ఇంకా ఈ వయసులో బుకాయింపులెందుకు? నిజాలు చెప్పడానికి మొహమాటమెందుకు? పదవి పోతుందని భయమెందుకు? ప్రజలకు అక్కరకు రాని పదవి, నాయకత్వం పేరు ప్రతిష్టలు ఎందుకు? బిఆర్‌ఎస్‌లో వున్నప్పుడు వున్న విలువ, హెూదా, గౌరవం, మర్యాద కాంగ్రెస్ దక్కలేదు. పార్టీ పిరాయించినా నియోజకవర్గానికి అభివృద్ది నిధులు అందలేదు. ఇంకా ఎందుకు మొహమాటాలు. నిజాలు ఇప్పటికైనా మాట్లాడి నిస్వార్ధంగా ప్రజలను చైతన్యం చేయాలి. సరిగ్గా ఓ పది రోజుల క్రితం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం ఇలాగే కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. కాని పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేసినంత ఘాటు వ్యాఖ్యలు చేయలేదు. రాజకీయమే కాంగ్రెస్‌నుంచి మొదలు పెట్టినా, మధ్యలో బిఆర్‌ఎస్‌కు చుట్టపు చూపుగా వచ్చి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరినా అక్కడ దానంకు నయా పైసా విలువ దక్కడం లేదన్నది ఆయన నోటితోనే చెప్పిన మాట?పార్టీ మారి ఇంత కాలమైనా సరే పట్టుమని పదికోట్ల అభివృద్ధి నిధులు ఇవ్వలేదు. అని దానం తేల్చి చెప్పారు. సరిగ్గా ఇప్పుడు పోచారం అదే చెబుతున్నారు. ఈ మాటలు ఈ ఇద్దరివే కాదు, పార్టీ పిరాయించిన మిగత ఎమ్మెల్యేల మనసులోమాట కూడా..కాని వాళ్లు బైట పడడం లేదు. ఈ ఇద్దరు మాత్రం నోరు తెచిరి వాస్తవాలు చెబుతున్నారు. కారు దిగి కాంగ్రెస్‌లో చేరినా సంగారెడ్డి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తాను కాంగ్రెస్‌లో ఇమడలేనని కాస్త ముందుగానే తెలుసుకున్నాడు. వెంటనే కాంగ్రెస్‌కు హాండ్ ఇచ్చి, మళ్లీ కారెక్కారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో మెజార్టీ కార్పోరేటర్లను గెలిపించి గులాబీపార్టీకి బహుమతిగా ఇచ్చారు. ఇప్పుడు కేసిఆర్‌ను పొగడ్తలతో ముంచెత్తినా కారులో మాత్రం పిరాయింపు దారులకు చోటు వుండదు. ఒక వేళ బిఆర్‌ఎస్ పిరాయింపు దారులు కారెక్కేందుకు ముందుకు వచ్చినా, వారిపై పార్టీ కనికరం చూపించే పరిస్థితి లేదు. కారు దిగినప్పుడే దర్వాజలు మూసుకుపోయాయి. నిజం చెప్పాలంటే పార్టీ మారిన పది మందిలో తొమ్మిది మంది రాజకీయాలు త్రిశంకు స్వర్గంలో వేలాడుతున్నాయి. ఒక వేళ మాది తప్పైందని పొర్లు దండాలు పెట్టినా కారు ఎక్కనివ్వరు. ఇన్నిమాటలు మాట్లాడిన తర్వాత కాంగ్రెస్‌లో నెగలనివ్వరు. కమలం దరి చేర్చుకోదు. ఒక వేళ కమలం తమ గూటికి స్వాగతం పలికినాజనం మెచ్చరు. చేసుకున్న వాళ్లకు చేసుకున్నంత మహదేవా! అన్నట్లు జరిగింది. చేజేతులా తమ రాజకీయ భవిష్యత్తును సర్వనాశనం చేసుకున్నారు. తొందరపడి కండువాలు మార్చుకున్నామని ఇప్పుడు కుమలిపోతున్నారు. మధనపడుతున్నారు. కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి కండువాలు మార్చుకున్నామని కుళ్లికుళ్లి ఏడుస్తున్నారు? కులం చెడినా సుఖం దక్కుతుందని అనుకున్నారు. కాని అటు కులంచెడింది? ఇటు సుఖం పోయింది? ఆశల పల్లకెక్కి ఊరేగుదామనుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులు తమకు ప్రత్యేకంగా వస్తాయని ఆశపడ్డారు. ప్రజా ప్రభుత్వ పాలకులు చెప్పింది విని నమ్మారు. క్షణం కూడా ఆలోచించుకోకుండా కండువాలు మార్చుకున్నారు. ప్రజల కోసమే తాము పార్టీ మారామని గొప్పలు చెప్పుకున్నారు. ఇప్పుడు ఆ ప్రజల మధ్యకు రాలేక, సమాధానం చెప్పుకునే స్థితి లేకుండా చేసుకున్నారు. కాంగ్రెస్ మాటలు విని కేసిఆర్‌ను మోసం చేశామని చెప్పినంత మాత్రాన చేసిన తప్పు సరిదిద్దుకోలేరు. కండువా మారితే మళ్లీ కాలం కలిసి వస్తుందనుకున్నారు. కాని కాలం తలకిందులు చేస్తుందని ఊహించలేకపోయారు. ఎగేసుకొని పోయారు. కండువా మార్చినంత కాలం కూడా వుండలేమని తెలుసుకున్నారు. పొరపాటు చేశామని కళ్లు తెరిచారు. అయినా ఇంకా ఏదో ఆశతో ఇంత కాలం వున్నారు. ఇప్పుడు పూర్తిగా మబ్బులు తేలిపోయాయి. పరువుపోయింది. పరపతి పోయింది. రాజకీయం సర్వనాశనమైందని తెలుసుకుంటున్నారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుంటే వృధా అని ముందే ఆలోచించుకోలేకపోయారు. ఎంత అనుభవం వుంటే ఏం లాభం. ఇంటికి వచ్చిన కండువా కప్పిన వాళ్లు కనిపించకుండా పోయారు. పలకరించినా పలికే పరిస్దితి లేకుండాపోతుందని ముందు తెలియదా? పిరాయింపు ఎమ్మెల్యేలకు ఒక్క పైసా ఇవ్వొద్దని ప్రభుత్వం నుంచే ఆదేశాలున్నాయని తెలుసుకొని నివ్వెర పోతున్నామని చెప్పుకుంటే చేసిన పాపం ఊరికే పోతుందా? తగిన శాస్తి జరిగిందా? అయితే చేసిన పాపం కొంచైమైన కడుక్కోవాలనుకుంటే రాజకీయ సన్యాసాలు తీసుకుంటేనే మేలు. దానితోపాటు కేసిఆర్ హాయంలో జరిగిన అభివృద్ధిని గురించి ప్రజలకు చెబితే నన్నా చేసిన పాపం కొంతలో కొంతైనా పోతుంది. ప్రజలు కూడా కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన అలవి కాని హామీలు నమ్మే మోసపోయామని గుర్తించినంత స్పీడ్‌గా పార్టీ మారిన ఎమ్మెల్యేలు గుర్తించలేకపోయారు. ప్రజలు ఇక ప్రజా ప్రభుత్వం మీద ఏనాడో ఆశలు వదులుకున్నారు. కాని పిరాయింపు ఎమ్మెల్యేలలో ఇంకా కొంత మంది దింపుడుకళ్లం ఆశతోవుంటున్నట్లున్నారు. వాళ్లకు జ్ఞానోదయం అయ్యేందుకు ఎంతో సమయం లేదు. ప్రజలే ఇక ఆరు గ్యారెంటీలు రావని తెలుసుకున్నా, పిరాయింపు ఎమ్యెల్యేలు నిధులు రాకపోతాయా? అని ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు అవమానాలకు గురి చేస్తున్నా అందులోనే వుంటూ అక్షింతలు చల్లించుకుంటున్నారు. ఏది ఏమైనా గూడెం కారెక్కినా దానం, పోచారం మాత్రం రాజకీయానికి దారేది అని వెతుక్కునే పనిలో వున్నారు. కేసిఆర్ గొప్పదనం, కేటిఆర్ చురుకుదనం, హరీష్‌రావు మాస్ లీడర్ నాయకత్వం గురించి మాట్లాడుతూ కొంత పాపం కడిగేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.


మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....


మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999





నిష్పక్షపాత వార్తల సమాహారం

# నేటిధాత్రి ®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక


గురువారం 13-08-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 126 రూ॥ 6.00




# బకాయిలపై సీఎం కొరడా

"నేటిధాత్రి" ఎఫెక్ట్




## బకాయిలు చెల్లించకపోతే మిల్లులు స్వాధీనం!

స్వాధీనం చేసుకున్న మిల్లులను మహిళా సంఘాలకు అప్పగిస్తామని సీఎం ప్రకటన.



బకాయి మిల్లర్ల కు సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్.

## ఎవరిమీద మీ తిరుగుబాటు' అని నేటిధాత్రి కథనానికి స్పందించిన సీఎం.

### బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యం.. ఎగ్గొట్టిన మిల్లుల స్వాధీనం పరిశీలించండి: సీఎం రేవంత్‌రెడ్డి

- ప్రభుత్వం మీద నిందలు వేసిన మిల్లర్లు.
- అవసరమైతే తిరుగుబాటు చేస్తామని మిలర్ల హెచ్చరికలు.
- మిలర్ల వ్యవహారం పై సీరియస్ అయిన సీఎం రేవంత్ రెడ్డి.
- మిలర్ల బకాయిలన్నీ వసూలు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు.
- బకాయిలు చెల్లించని మిల్లులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని మిల్లర్లకు హెచ్చరిక.

**10 సంవత్సరాల నుండి "నేటిధాత్రి"పత్రిక సివిల్ సప్లై శాఖ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై వరుస కథనాలు ప్రచరిస్తూనే ఉంది మళ్లీ ఆ కథనాలను మీ "నేటిధాత్రి" పత్రికలో త్వరలో ప్రారంభం.**

- లెక్క మొదలు పెడితే 60 వేల కోట్ల కుంభకోణం?

**ఈ వ్యవహారంపై పూర్తి కథనం త్వరలో మీ "నేటిధాత్రి" లో.**

హైదరాబాద్, నేటిధాత్రి:
సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశం చేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు.
ఈరోజు (బుధవారం) ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉద్దేశ పూర్వకంగా

### మిల్లర్లు కక్కాల్సింది 4235 కోట్లు కాదు.. 60 వేల కోట్ల పైచిలుకే?

- అసలు బకాయిదారులు బడా మిల్లర్లే
- దేశాలు దాటిన మిల్లర్లే వేలకోట్లు కట్టాలి
- సివిల్ సప్లై లో ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్యలో వివిధ రకాల కుంభకోణాలు.

**త్వరలో మీ "నేటిధాత్రి"లో సన్సేషనల్ స్టోరీ.**

డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తాం..**

మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఆర్మీలో తెలంగాణ యువతకు భారీ అవకాశాలు!

### జిల్లాల్లో శిక్షణ కేంద్రాలు.. సీఎం రేవంత్ కీలక ప్రతిపాదన

హైదరాబాద్, , నేటిధాత్రి:
ఆర్మీ నియామకాల్లో తెలంగాణ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి. రాజేష్ పుష్కర్‌తో సీఎం భేటీ అయ్యారు. జిల్లా కేంద్రాల్లో ఆర్మీ నియామకాలకు ముందు యువతకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రాజేష్ పుష్కర్.. శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు అంగీకరించారు.
వరదలు, విపత్తుల సమయంలో సహాయక చర్యల్లో ఆర్మీ మరింత చురుగ్గా పాల్గొనాలని సీఎం కోరగా, రాష్ట్రంలో ప్రత్యేకంగా స్పందించేలా స్థానిక ఆర్మీ అధికారులకు సూచిస్తామని రాజేష్



పుష్కర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టును ఆయన అభినందించారు.

# ఎస్టీలకు ద్రోహం!

## భూములు గుంజుతూ.. నిధులు ఆపుతూ!



- లగచర్ల ఘటనపై హరీశ్‌రావు ఫైర్
- సిద్దిపేట అభివృద్ధిపై వెల్లడి
- గిరిజన యువత పారిశ్రామికవేత్తలు కావాలి

సిద్దిపేట, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు తీవ్ర అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. సిద్దిపేటలో ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గిరిజన యువత ఉద్యోగాలు వెతుక్కునే స్థాయి నుంచి పదిమందికి ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.
ఎస్టీ కార్పొరేషన్‌కు

08 లో

## ఖండాంతరాల్లో సిద్దిపేట ఖ్యాతి!

- బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఉదయ్ నాగరాజు
- ఘనంగా పౌర సన్మానం.. యువతకు ఆదర్శమన్న హరీశ్‌రావు

08 లో

సిద్దిపేట, నేటిధాత్రి:
బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఎన్నికైన సిద్దిపేట బిడ్డ ఉదయ్ నాగరాజుకు ఘనంగా పౌర సన్మానం జరిగింది. సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ఉదయ్ నాగరాజును శాలువాతో సత్కరించారు.



## కేరళం పేరుకు బీఆర్ఎస్ మద్దతు

### భాషా, సంస్కృతికి గుర్తింపు ఇవ్వాలి: వద్దిరాజు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చే బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రాజ్యసభలో బుధవారం కేరళ రాష్ట్రం పేరు మార్పు బిల్లు--2026పై జరిగిన చర్చలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడారు. కేరళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
మలయాళ ప్రజల భాష, సంస్కృతి, చారిత్రక గుర్తింపును ప్రతిబింబించేలా 'కేరళం' పేరును అధికారికంగా గుర్తించాలన్న ప్రతిపాదన అభినందనీయమని అన్నారు. కేరళ శాసనసభ ఆమోదించిన తీర్మానం మేరకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 3కు అనుగుణంగా మొదటి షెడ్యూల్‌లో మార్పు చేసేందుకు ఈ బిల్లు తీసుకొచ్చారని వివరించారు.

**రాష్ట్రాల పేర్లు.. ప్రజల గుర్తింపు**

రాష్ట్రాల పేర్లు కేవలం భౌగోళిక గుర్తింపులు మాత్రమే కాదని.. అవి ఆయా ప్రాంతాల వారసత్వం, భాష, సంస్కృతి, ప్రజల సామూహిక గుర్తింపును ప్రతిబింబిస్తాయని రవిచంద్ర పేర్కొన్నారు. రాష్ట్రాల ఆకాంక్షలను గౌరవించడం ద్వారా భారత సమాఖ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.

**కేరళతో తెలంగాణకు విడదీయరాని అనుబంధం**

శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు వెళ్తారని రవిచంద్ర గుర్తుచేశారు. 41 రోజుల దీక్షతో శబరిమల దర్శనం చేసుకోవడం గొప్ప ఆధ్యాత్మిక సంప్రదాయమన్నారు.
శ్రీ అనంతపద్మనాభస్వామి, గురువాయూర్ వంటి పుణ్యక్షేత్రాలతో పాటు అలప్పుజ, మున్నార్ వంటి పర్యాటక ప్రాంతాలు కేరళకు ప్రత్యేక గుర్తింపు తెచ్చాయని తెలిపారు.

**వైద్య రంగంలో కేరళ నర్సుల సేవలు**

తెలంగాణలో కేరళకు చెందిన ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది సేవలందిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా కేరళ నర్సులు వైద్యారోగ్య రంగంలో విశ్వసనీయమైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. కేరళ ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం, పర్యాటకం, కళలు, సంగీత సంప్రదాయాలకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.

## కాంగ్రెస్ హత్య రాజకీయాలు : కేటీఆర్

### వెంగళ వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం: కేటీఆర్



- కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వెంకటేశం హత్య వెనుక ఉన్న అసలు సూత్రధారులను బయటకు తేవాలి
- బాధిత కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇస్తాం.. కుమార్తె విద్య, భవిష్యత్ బాధ్యత నాదే
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాత దర్యాప్తు చేయాలి
- సామాన్యులను బలిపశువులుగా మార్చి రాజకీయ లబ్ధి పొందడం దుర్మార్గం

సిరిసిల్ల, నేటిధాత్రి:
సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్‌కు చెందిన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం పరామర్శించారు. వెంకటేశం మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కేటీఆర్.. ఆయన భార్య, తల్లి, కుమార్తెను ఓదార్చారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా



ఉంటామని, న్యాయం జరిగే వరకు బాధిత కుటుంబం వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్

08 లో

# బాధ్యత నాదే: కేటీఆర్

## 171 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు!

### 5 వేల మందికి కంటి పరీక్షలు । 1,371 మందికి ఉచిత కళ్లద్దాలు

సిరిసిల్ల, నేటిధాత్రి:
వీర్నపల్లి మండలంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరాల్లో 5 వేల మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా.. 1,371 మందికి ఉచిత కళ్లద్దాలు అందించనున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. వీరిలో 171 మందికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించామని, ఆ 171 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు.
సిరిసిల్లలోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో వారికి చికిత్స అందిస్తామని చెప్పారు. వీర్నపల్లి నుంచి రోగులను ఆసుపత్రికి తీసుకెళ్లి, వైద్యం అనంతరం తిరిగి ఇళ్ల వద్దకు చేర్చే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.
నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీల్లోనూ కంటి వైద్య



శిబిరాలు నిర్వహిస్తామని.. అనంతరం వేములవాడ నియోజకవర్గంతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా అంతటా కార్యక్రమాన్ని విస్తరిస్తామని కేటీఆర్ ప్రకటించారు.




# Dissent flares up following the Karnataka cabinet expansion

ఛీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

## • Siddaramaiah's hand behind the dissent • Party suffers due to 'Shalya-like' sabotage

- Displeasure over lack of representation for his faction
- Siddaramaiah skips the swearing-in ceremony
- High Command takes a serious view of Siddaramaiah's stance
- Efforts underway to reconcile DK and Siddu
- Siddaramaiah's strategy: Maintain a grip on the party despite holding no official post
- DK Shivakumar acting strategically
- Attempts to gain a foothold in Siddaramaiah's strongholds
- Stern warnings issued to dissenting MLAs
- Announcement that resignations will be accepted immediately
- Siddaramaiah seeks to leverage his strength for bargaining

**Hyderabad, NetiDhathri :**
There is strong speculation in political circles that former Chief Minister Siddaramaiah is behind the controversy surrounding the current cabinet expansion in Karnataka. Intense dissent erupted within the Congress party after Chief Minister D.K. Shivakumar expanded his cabinet and inducted 19 new ministers. According to political analysts and internal sources, the influence of Siddaramaiah's faction is clearly visible behind this dissent. Although D.K. Shivakumar attempted to induct his own followers into the expanded cabinet, several MLAs fiercely loyal to Siddaramaiah secured key positions in the final list. This... This caused some dissatisfaction within the Shivakumar camp. Siddaramaiah did not attend the official swearing-in ceremony held on the day of the cabinet expansion. Speculation arose that he stayed away due to deep displeasure over the last-minute removal of Gayatri Shantegouda—who belongs to the Kuruba community—from the list. Previously, in accordance with the Congress high command's "two-and-a-half-year power-sharing" formula, Siddaramaiah had stepped aside and handed over the Chief Minister's post to D.K. Shivakumar. However, there is talk that Siddaramaiah is exerting pressure on CM Shivakumar through MLAs loyal to his faction to ensure he does not lose his grip on the government.

### Limited Number of Posts

Due to the limited number of ministerial berths (a maximum of 34 seats), D.K. Shivakumar was unable to accommodate everyone, leading to serious repercussions. Yashvantharayagouda Patil, the MLA from the Indi constituency, resigned from his legislative seat after failing to secure a ministerial post. Similarly, Sagar MLA Beluru Gopalakrishna announced his intention to resign. Following the exclusion of senior leader Tanveer Sait and others from the cabinet, their supporters took to the streets in protest in areas such as Bengaluru and Mysuru. However, the party high command and Chief Minister D.K. Shivakumar responded very sternly to this dissent. He made it clear that he would take seriously the threats of resignation from MLAs who failed to secure ministerial berths and would accept such resignations within minutes. "The party is paramount. If anyone resigns because they did not get a ministerial post, I will accept those resignations in a matter of minutes," Shivakumar warned sternly. He reminded the MLAs that he, too, had not received a ministerial post initially during Siddaramaiah's previous cabinet tenure and emphasized the need for patience in politics. He assured those who missed out on ministerial posts that they would soon be accommodated in government corporations and boards. It is an open secret that a battle for supremacy is underway between the Shivakumar and Siddaramaiah factions within the Karnataka Congress. Developments such as last-minute changes to the cabinet list—specifically the exclusion of names belonging to the faction loyal to Siddaramaiah—have taken place. Siddaramaiah's absence from the cabinet expansion swearing-in ceremony became a topic of political discussion, further highlighting the factional rifts. Overall, the internal power struggle between the Siddaramaiah and D.K. Shivakumar factions within the Karnataka Congress has once again come to the fore through this cabinet expansion. It is evident that while D.K. Shivakumar is attempting to bring both the government and the party under his control, Siddaramaiah is employing strategies behind the scenes to safeguard his influence.

### Siddaramaiah's Role

There are divergent views among the public and political analysts regarding the role and political acumen of former Karnataka Chief Minister Siddaramaiah. While one section views him as a strategic politician, another strongly criticizes his leadership. Two distinct facets of his political journey are evident. There is criticism that he fails to act effectively as a "troubleshooter" during complex political crises or internal party conflicts; instead of resolving issues, he is accused of turning them to his own political advantage. Critics argue that he prioritizes protecting his own faction (the 'Ahinda' coalition) and his loyalists over the party's interests, thereby causing injustice to other senior leaders. Financial experts and opposition parties allege that the free schemes (guarantees) introduced during his tenure placed a heavy burden on the state's economy and led to a shortage of funds for development projects. However, his supporters argue that he enjoys immense popularity among the backward classes, Dalits, and minorities (the 'Ahinda' constituency) in Karnataka. He is regarded as one of the few leaders with the mass appeal necessary to garner votes at the grassroots level. He holds the record for presenting the state budget more than 13 times as Finance Minister and served a full five-year term as Chief Minister.

### DK as the Troubleshooter

It is a fact that D.K. Shivakumar played a pivotal role as a 'troubleshooter' during every crisis, helping bring the party to power in Karnataka. However, under the 50:50 formula proposed by the Congress high command (an agreement to share power for two-and-a-half years each), D.K. Shivakumar is slated to take over as Chief Minister only in June 2026. There are strong political reasons behind Siddaramaiah's reluctance to relinquish his grip on power, both before and after this scheduled transition. This is likely Siddaramaiah's final election, and he wishes to conclude his long political journey while maintaining a firm hold on power. He is concerned that losing office would diminish his influence in state politics and weaken his faction's standing. Siddaramaiah represents the powerful 'Ahinda' vote bank—comprising Backward Classes, Dalits, and minorities. He is exerting pressure through MLAs loyal to him, arguing that if D.K. Shivakumar (who belongs to the Vokkaliga community) takes full control, the priority accorded to the Ahinda section might decline. Siddaramaiah's influence was clearly evident in the recent cabinet expansion as well. He fears that if he remains passive, his followers will be denied prominence in the cabinet and government, allowing the D.K. Shivakumar camp to establish total dominance. The 'Five Guarantees' schemes introduced during Siddaramaiah's tenure have received a positive response from the public. His camp believes that the credit for the success of these schemes should rest entirely with him, rather than being transferred to the government led by D.K. Shivakumar. This is why the allocation of ministerial berths during the recent cabinet expansion sparked intense controversy. However, the party high command has acknowledged D.K. Shivakumar's efforts. He acted as a troubleshooter for the Congress party during difficult times—such as when he safeguarded Congress MLAs from Gujarat and Madhya Pradesh in resorts. Even while facing ED and IT cases—both during Siddaramaiah's previous tenure and the subsequent BJP rule—D.K. Shivakumar kept the Congress party alive at the grassroots level.

### Siddaramaiah's Machiavellian Politics

According to political analysts, it is not that a senior leader like Siddaramaiah is unaware that such internal rifts could harm the party's future. However, in politics, "immediate personal standing and future legacy" sometimes take precedence over the party's long-term interests. Siddaramaiah believes that the Congress party's victory in Karnataka was not solely due to the Vokkaligas (D.K. Shivakumar's faction), but rather driven by the votes of Backward Classes, Dalits, and minorities (collectively known as 'Ahinda'). He intends to signal to the High Command that if he were to step aside completely, this massive vote bank would drift away from the Congress, causing significant damage to the party itself. According to the power-sharing arrangement, D.K. Shivakumar is set to become Chief Minister in June 2026 (after a two-and-a-half-year term). However, if Siddaramaiah remains entirely passive, his followers might not secure priority in the government or in the allocation of tickets for upcoming elections. He believes that such pressure tactics are essential to safeguard the interests of his political protégés. He is leveraging this dissent to constantly remind the party leadership in Delhi that unilateral control does not work within the Congress and that it would be difficult for D.K. Shivakumar's administration to function smoothly without his support.

### Suicidal for the Party

Ministers and MLAs are neglecting public issues and becoming engrossed in internal politics regarding factional loyalties and the distribution of posts. This is fueling public resentment against the government. Opposition parties are devising strategies to exploit these weaknesses within the Congress. There is a risk that they might capitalize on the MLAs' discontent to destabilize the government. It is worth noting that the Congress-JD(S) coalition government collapsed in 2018–19 precisely due to similar internal rifts. Repeating the same mistake now is proving to be akin to political suicide. Overall, it appears that for Siddaramaiah, preserving his own political empire and faction takes precedence over the future of the party.

### DK's Strategic Moves

D.K. Shivakumar is taking strategic steps to counter the pressure and internal dissent emanating from Siddaramaiah's camp. Unlike in the past—when he might have been seen as a leader who merely compromised—he is now acting firmly in his capacity as Chief Minister to retain the post he earned through hard work and to establish full control over the government. He has openly delivered a stern rebuttal to MLAs (such as Yashvantharayagouda Patil) who threatened to resign over not receiving ministerial berths. By declaring, "If you submit your resignations, I will accept them within minutes," he sent a clear signal that he would not yield to blackmail politics. The Congress High Command (Mallikarjun Kharge, Rahul Gandhi) places its trust in D.K. Shivakumar; they are conveying to the dissident leaders that failure to heed his directives will inevitably lead to disciplinary action. Since the number of cabinet berths is limited, accommodating everyone is impossible; consequently, Shivakumar is implementing the following plan. Senior MLAs who missed out on ministerial berths are being offered Cabinet rank or the chairmanship of government corporations and boards with substantial budgets. He is attempting to pacify the MLAs by reminding them that when Siddaramaiah first became Chief Minister, he too did not receive a ministerial post initially, yet he remained patient. While Siddaramaiah draws strength from the 'AHINDA' coalition, D.K. Shivakumar enjoys the full backing of the Vokkaliga community, a highly influential group in Karnataka. To diminish Siddaramaiah's hold, Shivakumar is winning over key Lingayat and Dalit leaders to his side, thereby building a strong faction of his own within the cabinet to rival Siddaramaiah's camp. Since assuming office, D.K. Shivakumar has focused intently on Bengaluru's development ('Brand Bengaluru') and the state's infrastructure. By personally overseeing the implementation of the five guarantee schemes, he is ensuring that the public's trust in the government translates into credit for himself.

### High Command's Warnings

To defuse this internal political crisis and prevent the collapse of the government in Karnataka, the Congress High Command (Mallikarjun Kharge, Rahul Gandhi, and K.C. Venugopal) has already prepared a clear course of action. The party leadership in Delhi is sending a strong message that no one—regardless of their stature—will be spared if they act in a manner that tarnishes the party's reputation. Regarding the MLAs who announced their resignations out of dissatisfaction (such as Yashvantharaya Gowda Patil and Beluru Gopalakrishna) and the figures of Siddaramaiah and D.K... Shivakumar is set to summon both leaders to Delhi soon for one-on-one meetings. The High Command has already warned that discussing internal party matters with the media or publicly submitting resignation letters constitutes indiscipline, and that a recurrence of such actions would inevitably lead to suspension. Although Siddaramaiah stepped down in adherence to the power-sharing agreement, the High Command is deeply dissatisfied with his continued behind-the-scenes political maneuvering. Party leaders in Delhi intend to make it clear that Siddaramaiah must extend full cooperation to the government and that the responsibility for ensuring that MLAs from his faction do not make statements against the government lies with him. The High Command is also considering shifting Siddaramaiah away from state politics to some extent and assigning him key responsibilities at the national level or within the AICC in the near future. A new plan is being examined to appease dissatisfied factions and balance various social equations (Lingayat, Dalit, and Minority groups). The proposal suggests that while D.K. Shivakumar would remain Chief Minister, dissent could be mitigated by appointing two or three senior leaders from different communities as Deputy Chief Ministers; this move would help pacify communities aggrieved by the lack of ministerial representation. Furthermore, the High Command plans to personally review the list of pending appointments for chairpersons of government boards and corporations and expedite the filling of these posts, prioritizing dissatisfied MLAs. Directives have been issued to Shivakumar. Overall, given that Karnataka is a crucial state for the 2029 general elections, the party high command will not tolerate the government collapsing due to internal infighting. The leadership in Delhi is moving towards accommodating the Siddaramaiah faction while simultaneously extending full support to D.K. Shivakumar's leadership.

### Siddaramaiah Shifts Strategy

With the party high command tightening its grip on Karnataka politics and D.K. Shivakumar securing a strong hold on the Chief Minister's post, Siddaramaiah has moved away from his earlier aggressive approach, opting instead for a cautious, behind-the-scenes political strategy. Realizing that direct confrontation could invite the high command's wrath, he is recalibrating his tactics. He is orchestrating a situation where MLAs from his faction—who missed out on ministerial berths—publicly voice their discontent and threaten to resign. His plan is to demonstrate to the high command that the situation is beyond his control and that the MLAs themselves are dissatisfied. Given that D.K. Shivakumar belongs to the Vokkaliga community, Siddaramaiah is engaging in internal discussions with senior Dalit and Lingayat leaders within the Congress party. Through them, he aims to push for additional Deputy Chief Minister posts, thereby seeking to decentralize the power held by Chief Minister Shivakumar. His strategy also involves keeping the party leadership in Delhi constantly apprehensive that if the Shivakumar-led government attempts to sideline his faction or 'Ahinda' leaders, the Congress could lose that crucial vote bank in the upcoming elections. They are preparing to seize upon any lapses in CM Shivakumar's administration—particularly regarding the implementation of the 'five guarantee' schemes or the allocation of funds for Bengaluru's development—as a pretext to take the matter up with the party high command. His strategy is to demonstrate that, given his own extensive experience in budget formulation and financial management, the party would once again need him should Shivakumar falter. While agreeing to move into national politics, his next plan involves securing a guarantee from the high command that his son or closest associates will be allotted key portfolios and given prominence within the Karnataka Congress and the state cabinet in return.

### DK and Siddaramaiah are the two eyes of the Congress party.

It would be an extremely difficult and challenging task for D.K. Shivakumar to bring the Congress party back to power in Karnataka single-handedly, without Siddaramaiah's support. Although D.K. Shivakumar possesses exceptional organizational skills, strategic acumen, and financial strength, he lacks the mass appeal that Siddaramaiah commands among Karnataka's electorate. D.K. Shivakumar is a master at strengthening the party cadre at the grassroots level; he is unparalleled in coordinating leaders from the booth level upwards and devising election strategies. Furthermore, Shivakumar holds an unassailable grip over the highly influential 'Vokkaliga' community in Karnataka. In the past, this demographic largely leaned towards the JD(S), but thanks to Shivakumar, they have now shifted their allegiance to the Congress. He possesses a strong knack for mobilizing substantial election funds and managing disgruntled leaders. Backward classes, Dalits, and minorities (Muslims) collectively constitute over 60% of Karnataka's population. Siddaramaiah is the sole towering figure for this 'Ahinda' coalition. If Siddaramaiah were not active, there is a risk that this massive vote bank would drift away from the Congress and gravitate towards the BJP or other parties. While D.K. Shivakumar holds significant sway in the Old Mysuru region, he lacks the mass appeal and popularity that Siddaramaiah commands in the North Karnataka, Kittur Karnataka, and Kalyana Karnataka regions. The BJP is attempting to portray a Congress without Siddaramaiah as merely a party of the Vokkaligas; this perception could further alienate the Lingayats—another major social group in the state—from the Congress. For the Congress to win in Karnataka, D.K. Shivakumar's strategic acumen and Siddaramaiah's mass appeal act as the two essential wheels of the campaign. While the party might secure seats through D.K. Shivakumar's solo efforts, achieving the absolute majority (113 seats) required to form the government would be impossible without Siddaramaiah's support.

### DK's Bid to Emerge as a Mass Leader

D.K. Shivakumar is focusing intently on North Karnataka in an effort to transcend his identity as merely a leader from the Old Mysore region and emerge as a mass leader with state-wide appeal. He is taking strategic steps to strengthen both his own image and the Congress party in this region, which is traditionally a stronghold of Siddaramaiah. Irrigation is a highly emotive and critical issue for North Karnataka, and Shivakumar is leveraging this to his advantage. Drawing on his past experience as the Minister for Water Resources, he is allocating special funds—in his capacity as a key leader—to accelerate projects like Mahadayi and Upper Krishna, which are vital for supplying drinking and irrigation water to the region. He is building trust among farmers by holding direct meetings to address their concerns and personally monitoring the progress of these projects. The Lingayats constitute the most powerful and politically decisive community in North Karnataka; although D.K. Shivakumar belongs to the Vokkaliga community, he is making concerted efforts to garner support from the Lingayats. He frequently visits prominent Lingayat *mathas* (monasteries)—such as the Siddaganga Matha and Murusa Vira Matha—in areas like Hubballi, Dharwad, Kalaburagi, and Belagavi to seek the blessings of the *Swamijis* (pontiffs). He maintains good relations with senior Lingayat leaders from North Karnataka, such as Laxman Savadi and Jagadish Shettar, while prioritizing Lingayat MLAs from the region in his cabinet. He is striving to address the dissatisfaction among the people of North Karnataka regarding perceived neglect by the Bengaluru-based government. Moving beyond limiting the use of the Suvarna Vidhana Soudha in Belagavi solely to winter assembly sessions, he is now conducting key cabinet meetings and government reviews there. He has significantly increased the frequency of his tours and public meetings in North Karnataka districts—specifically Vijayapura, Bagalkot, Yadgir, and Raichur—compared to the past. By offering young and second-tier Congress leaders from the region direct access to party positions and upcoming roles in boards and corporations, he is successfully winning their allegiance. Through this strategy, he is building a support system at the grassroots level that will stand by him in the future, independent of Siddaramaiah's involvement.

# ఎస్టీలకు ద్రోహం!

సిద్దిపేట, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు తీవ్ర అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. సిద్దిపేటలో ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గిరిజన యువత ఉద్యోగాలు వెతుక్కునే స్థాయి నుంచి పదిమందికి ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.
ఎస్టీ కార్పొరేషన్‌కు రూ.2,730 కోట్లు కేటాయించామని ప్రభుత్వం చెబుతున్నా.. రూ.70 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని హరీశ్‌రావు విమర్శించారు. గిరిజన యువతకు అందాల్సిన సబ్సిడీలు, సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. లగచర్లలో భూములు ఇవ్వబోమని ప్రశ్నించిన గిరిజనులను అరెస్టు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారి భూములను ఇతరులకు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎస్టీల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు.

### తండాలను పంచాయతీలుగా మార్చాం

బీఆర్ఎస్ హయాంలో 3,300 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించామని తెలిపారు. గిరిజన రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచామని, ఆరు లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చామని గుర్తుచేశారు. గిరిజన మహిళల కోసం ప్రత్యేక గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

### 'టిక్కీ' ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

గిరిజన యువతకు ప్రభుత్వ పథకాలు, రాయితీలు, రుణాలపై అవగాహన కల్పిస్తున్న ౧×జజ× సేవలను హరీశ్‌రావు అభినందించారు. సంస్థ గిరిజన యువతకు మార్గదర్శిగా ఉండటంతో పాటు పెండింగ్ సబ్సిడీల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.

### 'శుద్ధి పేట'గా సిద్దిపేట

బంగారు మైసమ్మ దేవాలయ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న హరీశ్‌రావు.. ప్రజల సహకారంతో సిద్దిపేటను పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దామని అన్నారు. బంగారు మైసమ్మ దేవాలయానికి రూ.16 లక్షలు, ముత్యాల పోచమ్మ దేవాలయానికి రూ.14 లక్షలతో షెడ్లు నిర్మించామని తెలిపారు. రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ వంటి రిజర్వాయర్లతో సిద్దిపేటను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు.

### పేదలకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు

ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని సందర్శించిన హరీశ్‌రావు.. రోజుకు 150 మందికి పైగా కంటి పరీక్షలు, నెలకు 450కి పైగా శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో 60 శాతం మందికి ఉచితంగా శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని చెప్పారు. గ్రామాల్లో అవగాహన శిబిరాలు నిర్వహించి మరింత మంది పేదలకు సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.



- ఈ నెల 16న సీఎం పరకాలలో పర్యటన..
- 100 పడకల ఆసుపత్రి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభం
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల భవనానికి శంకుస్థాపన
- గొడ్ల అంగడిలో సీఎం రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభ

# నెరవేరుతున్న పరకాల ప్రజల కల



పరకాల, నేటిధాత్రి:
పరకాల ప్రజల చిరకాల ఆకాంక్షలు ఒక్కొక్కటిగా సాకారం కానున్నాయి.నియోజకవర్గ అభివృద్ధిలో కీలకమైన విద్య, వైద్య రంగాలకు సంబంధించిన మూడు ముఖ్య కార్యక్రమాలు ఒకే రోజు చేపట్టనుండటంతో పరకాలపై కొత్త ఆశలు నెలకొన్నాయి.ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరకాల పర్యటనకు రానున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి వెల్లడించారు.సీఎం పర్యటనలో భాగంగా 100 పడకల ఆసుపత్రి,ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభించడంతో పాటు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.అనంతరం పరకాల పట్టణంలోని గొడ్ల అంగడిలో నిర్వహించే భారీ బహిరంగ సభలో సీఎం పాల్గొననున్నారు.ఒకే రోజు మూడు కీలక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు భారీ బహిరంగ సభ జరగనుండటంతో నియోజకవర్గంలో ఆసక్తి నెలకొంది.చాలాకాలంగా స్థానిక ప్రజలు కోరుకుంటున్న వైద్య సదుపాయం అందుబాటులోకి రావడం,విద్యార్థులకు డిగ్రీ విద్యకు అవకాశం ఏర్పడటం,భవిష్యత్‌లో రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా మెరుగైన విద్యా వసతులు అందుబాటులోకి రానుండటం పరకాల అభివృద్ధిలో కీలక పరిణామాలుగా మారనున్నాయి.

### వైద్యానికి స్థానిక భరోసా

100 పడకల ఆసుపత్రి ప్రారంభంతో పరకాల వైద్య రంగంలో కీలక మార్పు చోటుచేసుకోనుంది.ఇప్పటివరకు మెరుగైన వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సిన ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.అత్యవసర సమయాల్లో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో పరకాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ఈ సదుపాయం ఉపయోగపడనుంది.ఎన్నో ఏళ్లుగా 100 పడకల ఆసుపత్రి కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం కానుండటం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది.ఆసుపత్రి సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే స్థానిక వైద్య మౌలిక వసతులు మరింత బలోపేతం కానున్నాయి.

### విద్యార్థులకు డిగ్రీ విద్య చేరువ

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభంతో పరకాల ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య స్థానికంగానే అందుబాటులోకి రానుంది.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇది ప్రయోజనకరంగా మారనుంది.డిగ్రీ విద్య కోసం ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో ప్రయాణం,వసతి వంటి అదనపు భారం కూడా తగ్గనుంది.పేద,మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు స్థానికంగా ఉన్నత విద్య అందుబాటులోకి రావడం విద్యా రంగంలో కీలక పరిణామంగా భావిస్తున్నారు.

### యంగ్ ఇండియాతో పాఠశాల విద్యకు ఊతం

యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనుండటంతో పరకాల విద్యా రంగంలో మరో ముందడుగు పడనుంది.భవిష్యత్‌లో ఆధునిక వసతులతో పాఠశాల అందుబాటులోకి వస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు లభించనున్నాయి.పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు స్థానికంగా అవకాశాలు పెరగడం నియోజకవర్గ విద్యార్థులకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూర్చనుంది.

### గొడ్ల అంగడిలో భారీ బహిరంగ సభ

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనలో భాగంగా పరకాల పట్టణంలోని గొడ్ల అంగడిలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.సభకు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉంది.సభ ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పరిశీలిస్తూ పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఎమ్మెల్యే చొరవతో కార్యక్రమాలకు రూపకల్పన

నియోజకవర్గ ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్య, వైద్య రంగాల్లో కీలక సదుపాయాల కోసం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చొరవ తీసుకుంటున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఏర్పడింది.ప్రజల సమస్యలు,అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటి సాధన కోసం ఎమ్మెల్యే చేస్తున్న ప్రయత్నాల నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.ఈ నెల 16న సీఎం పర్యటనకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే స్వయంగా వెల్లడించడంతో కార్యక్రమాలపై స్పష్టత ఏర్పడింది.

### పరకాలకు పూర్వ వైభవం దిశగా

వైద్యం, ఉన్నత విద్య,పాఠశాల విద్యకు సంబంధించిన మూడు కీలక కార్యక్రమాలు ఒకే రోజు చేపట్టడం పరకాల అభివృద్ధి ప్రస్థానంలో ప్రత్యేక ఘట్టంగా నిలవనుంది.ఇప్పటికే చారిత్రక,వాణిజ్య ప్రాధాన్యం కలిగిన పరకాలకు విద్య,వైద్య రంగాల్లో కొత్త సదుపాయాలు చేరడంతో పట్టణ ప్రాధాన్యం మరింత పెరిగే అవకాశం ఉంది.ప్రజలకు అవసరమైన సదుపాయాలు స్థానికంగానే అందుబాటులోకి వస్తే పరకాలపై ఆధారపడే పరిసర ప్రాంతాల సంఖ్య కూడా పెరగనుంది.విద్యార్థులకు విద్యా అవకాశాలు,ప్రజలకు వైద్య భరోసా లభించడం ద్వారా పరకాల అభివృద్ధికి కొత్త బాట పడనుంది.ఎన్నో ఏళ్లుగా పరకాలకు పూర్వ వైభవం రావాలని కోరుకుంటున్న ప్రజల ఆకాంక్షలకు ఈ పరిణామాలు బలాన్నిస్తున్నాయి.ఈ నెల 16న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనతో పరకాల అభివృద్ధి ప్రస్థానంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టనుంది.

### పరకాల అభివృద్ధికి ఇది శుభసంకేతం

పరకాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కార్యరూపం దాల్చడం సంతోషంగా ఉంది.ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా జరుగుతున్న కార్యక్రమాలు పరకాల అభివృద్ధికి కొత్త దిశను చూపనున్నాయి.ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయం.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చొరవతో నియోజకవర్గానికి అవసరమైన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధించుకోవడం పట్ల సంతోషంగా ఉంది.సీఎం పర్యటన పరకాల అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని భావిస్తున్నాం...



-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఒంటేరు శ్రవణ్‌కుమార్

### పల్లె బిడ్డలకు పెద్ద అవకాశం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల,యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయి.మా మండలంలోని పేద,మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి తగ్గుతుంది.విద్యా అవకాశాలు గ్రామీణ ప్రాంతాలకు చేరువ కావడం వల్ల విద్యార్థుల భవిష్యత్‌కు మంచి పునాది ఏర్పడుతుంది.విద్యార్థుల అవసరాలను గుర్తించి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి విద్యా సంస్థల ఏర్పాటుకు చేస్తున్న కృషి అభినందనీయం.పరకాల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు కూడా అభివృద్ధి ఫలాలు మరింత విస్తరించాలని కోరుకుంటున్నాను.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను..



-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలపాక చందు

# ఖండాంతరాల్లో సిద్దిపేట ఖ్యాతి!





సిద్దిపేట, నేటిధాత్రి:
బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఎన్నికైన సిద్దిపేట బిడ్డ ఉదయ్ నాగరాజుకు ఘనంగా పౌర సన్మానం జరిగింది. సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ఉదయ్ నాగరాజును శాలువాతో సత్కరించారు.

### పల్లె నుంచి బ్రిటన్ చట్టసభకు..

ఉదయ్ నాగరాజు విజయం సిద్దిపేటకే కాకుండా తెలంగాణ, యావత్ భారతదేశానికి గర్వకారణమని హరీశ్‌రావు అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి వ్యక్తిగా ఉదయ్ నిలిచారని పేర్కొన్నారు. 47 ఏళ్ల వయసులోనే అత్యున్నత స్థాయికి ఎదగడం ఆయన ప్రతిభ, పట్టుదలకు నిదర్శనమన్నారు.

### యువతకు స్ఫూర్తి

చిన్న పల్లెటూరిలో పుట్టి బ్రిటన్ చట్టసభకు చేరిన ఉదయ్ జీవితం యువతకు ఆదర్శమని హరీశ్‌రావు అన్నారు. కలలు కనడమే కాకుండా వాటిని సాకారం చేసుకునేందుకు కష్టపడాలని పిలుపునిచ్చారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే తత్వం ఉదయ్‌లో ఉందని ప్రశంసించారు.

### తెలంగాణ ఉద్యమానికి అండగా..

ఉదయ్‌తో తనకు రెండున్నర దశాబ్దాల అనుబంధం ఉందని హరీశ్‌రావు గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో లండన్‌లో ఉంటూనే మాతృభూమి కోసం ఉద్యమానికి మద్దతుగా నిలిచారని తెలిపారు. విదేశాల్లో ఉన్నప్పటికీ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కుటుంబంతో కొనసాగించడం అభినందనీయమన్నారు.

### మరిన్ని ఉన్నత పదవులు రావాలి

ఉదయ్ నాగరాజు భవిష్యత్తులో బ్రిటన్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని హరీశ్‌రావు ఆకాంక్షించారు. ఆయన సన్మానం సిద్దిపేట ప్రజలకు, తెలంగాణకు, భారతీయులందరికీ గర్వకారణమన్నారు.

# ఎన్టీఆర్ భుజానికి విజయవంతంగా శస్త్రచికిత్స

**కిమ్స్‌లో ఆర్థ్రోస్కోపీ.. వైద్యుల పర్యవేక్షణలో నటుడు**
**2-3 నెలల్లో పూర్తిగా కోలుకునే అవకాశం..**
**క్రమబద్ధమైన పునరావాసం ప్రారంభం**



హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ భుజానికి సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో బుధవారం శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. ఇటీవల ఆయన భుజానికి గాయం కావడంతో ప్రత్యేక వైద్య నిపుణుల బృందంతో సంప్రదించిన అనంతరం ఆర్థ్రోస్కోపిక్ శస్త్రచికిత్స చేయాలని వైద్యులు నిర్ణయించారు.
కిమ్స్ ఆస్పత్రిలోని ఆర్థోపెడిక్ సర్జన్ల బృందం ఎన్టీఆర్‌కు శస్త్రచికిత్స నిర్వహించింది. ఆర్.ఎ. పూర్ణచంద్ర తేజస్వి, డా. నితిన్ బెజ్జంకి, డా. మధుసూదన్‌రావు, డా. శ్రీనివాస్‌రావు సూరపనేని ఈ శస్త్రచికిత్సలో పాల్గొన్నట్లు ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు.

### శస్త్రచికిత్స విజయవంతం

ఎన్టీఆర్ భుజానికి అయిన గాయాన్ని పరిశీలించిన అనంతరం ప్రత్యేక నిపుణుల సలహాతో తదుపరి చికిత్స, సంరక్షణకు ఆర్థ్రోస్కోపిక్ శస్త్రచికిత్స ప్రయోజనకరంగా ఉంటుందని నిర్ధారించినట్లు వైద్యులు తెలిపారు. అందుకు అనుగుణంగా కిమ్స్‌లో ఆర్థోపెడిక్ వైద్యుల బృందం శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది.
శస్త్రచికిత్స పూర్తిగా విజయవంతమైందని, ఎన్టీఆర్ క్షేమంగా ఉన్నారని కిమ్స్ వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని, ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడించారు.

### పునరావాస చికిత్స ప్రారంభం

శస్త్రచికిత్స అనంతరం ఎన్టీఆర్ కోసం క్రమబద్ధమైన పునరావాస కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వైద్యులు తెలిపారు. వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి, పునరావాస చికిత్స కొనసాగుతుందని పేర్కొన్నారు.
రెండు నుంచి మూడు నెలల వ్యవధిలో ఎన్టీఆర్ పూర్తిగా కోలుకుని తిరిగి సాధారణ స్థితికి వస్తారని వైద్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కిమ్స్ వైద్యులు తెలిపారు.

# కాంగ్రెస్ హత్య రాజకీయాలు : కేటీఆర్

సిరిసిల్ల, నేటిధాత్రి:
సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్‌కు చెందిన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం పరామర్శించారు. వెంకటేశం మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కేటీఆర్.. ఆయన భార్య, తల్లి, కుమార్తెను ఓదార్చారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, న్యాయం జరిగే వరకు బాధిత కుటుంబం వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వెంకటేశం మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరిపి, ఘటన వెనుక అసలు కారణాలు, బాధ్యులు, సూత్రధారులు ఎవరైనా వారిని వెలుగులోకి తీసుకురావాలని పోలీసులను డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హత్య రాజకీయాలు చేస్తున్నదని కేటీఆర్ అన్నారు. రాజకీయంగా తమను ఎదుర్కోవాలంటే ఎన్నికల్లో తలపడాలని, రాజకీయ విమర్శలు చేయవచ్చని, కేసులు పెట్టవచ్చని, కానీ సామాన్య ప్రజలను రాజకీయాలకు బలిపశువులుగా మార్చడం ఏమాత్రం సమర్థనీయం కాదని కేటీఆర్ అన్నారు. "రాజకీయ లబ్ధి కోసం అవసరమైతే మనుషుల ప్రాణాలు తీసే స్థాయికి రాజకీయాలు దిగజారడం అత్యంత బాధాకరం. తెలంగాణ రాజకీయాల్లో దాదాపు 20 ఏళ్లుగా తాను ఉన్నానని, ఇంత దిగజారిన, ఇంత దరిద్రపుగొట్టు రాజకీయాన్ని ఎప్పుడూ చూడలేదని" కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.
వెంకటేశం కుటుంబ పరిస్థితిని చూసి తీవ్ర భావోద్వేగానికి గురైన కేటీఆర్.. ఆయన చిన్నారి కుమార్తె తన తండ్రి కోసం ఎదురు చూస్తూ, మూడు రోజులుగా తినలేదని చెప్పడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. "ఆ పాప తన నాన్న రాలేదని బాధపడుతూ మూడు రోజులుగా తినలేదని చెబుతుంటే.. మనసున్న ఏ మనిషికైనా కళ్లల్లో నీళ్లు తిరగక మానవు. గుండె ద్రవించక మానదు" అని కేటీఆర్ అన్నారు.

### చిన్న పాత్రధారులను కాదు.. అసలు సూత్రధారులను గుర్తించాలి

వెంకటేశం మృతి ఘటనలో కొంతమంది కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసినప్పటికీ, వారు కేవలం పాత్రధారులు మాత్రమేనని, అసలు సూత్రధారులు ఎవరన్నది దర్యాప్తులో తేల్చాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. ఈ ఘటన వెనుక ఎవరున్నా, వారు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.
ఘటనకు సంబంధించి ఐదుగురిని అరెస్టు చేసినట్లు చెబుతున్నప్పటికీ, వారిలో ఇద్దరిని మాత్రమే రిమాండ్‌కు పంపించి, మిగతా ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇవ్వడంపై కూడా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు, తదుపరి చర్యలు పారదర్శకంగా ఉండాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులపై ఏమైనా ఒత్తిళ్లు ఉంటే వాటి మూలాలను కూడా వెలికితీయాల్సిన అవసరం ఉందన్నారు.
వెంకటేశం కుటుంబం నివసిస్తున్న ఇల్లు ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని కేటీఆర్ తెలిపారు. కొత్త ఇల్లు మంజూరు చేయాలని కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులను ఆశ్రయించినప్పటికీ, నెలల తరబడి తిప్పించుకున్నారని కుటుంబ సభ్యులు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు.
ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడినట్లు కేటీఆర్ వెల్లడించారు. "కుటుంబానికి ఇల్లు మంజూరు చేయండి. ఒకవేళ ప్రభుత్వం ఇవ్వలేని పరిస్థితి ఉంటే బీఆర్ఎస్ పార్టీ తరఫున మేమే ఇల్లు నిర్మించి ఇస్తాం. మీరు మా ప్రయత్నానికి అడ్డుగా ఉండొద్దని కలెక్టర్‌కు చెప్పాను" అని కేటీఆర్ తెలిపారు.



### కుమార్తె భవిష్యత్ బాధ్యత నాదే

తాను కేవలం సిరిసిల్ల ఎమ్మెల్యేగా మాత్రమే కాకుండా, ఆ కుటుంబానికి మాట ఇచ్చిన సోదరుడిగా బాధ్యత తీసుకుంటున్నానని కేటీఆర్ అన్నారు. వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు వారి వెంటే ఉంటామని స్పష్టం చేశారు.
వెంకటేశం కుమార్తె ప్రస్తుతం 11 ఏళ్ల వయసులో, ఐదో తరగతి చదువుతున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఆ బాలిక పేరుపై రూ.3 లక్షలు డిపాజిట్ చేసినట్లు వెల్లడించారు. ఆమె మేజర్ అయిన తర్వాత ఆ మొత్తం అందుబాటులోకి వచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా, బాలిక చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆమె చదువుతున్న పాఠశాల కరస్పాండెంట్‌తో తాను స్వయంగా మాట్లాడినట్లు చెప్పారు. పదో తరగతి వరకు బాలిక చదువుకు సంబంధించిన ఫీజులు తదితర ఖర్చుల విషయంలో తాను వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. "ఆమె పదో తరగతి తర్వాత ఏం చదువుకవాలనుకున్నా, ఆమె చదువు కొనసాగించే బాధ్యత కూడా నేను తీసుకుంటాను. ఆ తల్లికి ఈ విషయంలో మాట ఇచ్చాను" అని కేటీఆర్ తెలిపారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం కూడా బీఆర్ఎస్ పార్టీ తరఫున అందించినట్లు చెప్పారు.

### రాజకీయాలకు అతీతంగా దర్యాప్తు చేయాలి

ఈ ఘటనను రాజకీయ కోణంలో చూడకుండా, ఒక కుటుంబానికి జరిగిన అన్యాయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని కేటీఆర్ పోలీసు అధికారులను కోరారు. "దయచేసి ఇందులో రాజకీయాలు అవసరం లేదు. దీని వెనుక ఎంత పెద్దవాళ్లు ఉన్నా వారిని బయటకు తీసుకురండి. బాధిత కుటుంబానికి న్యాయం చేయండి" అని ఆయన పోలీసులను కోరారు. వెంకటేశం మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందన్న ఆరోపణలను కూడా కేటీఆర్ ప్రస్తావిస్తూ, ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు. ఈ విషయంలో స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. అయితే, ఈ ఆరోపణలపై పూర్తి స్థాయి దర్యాప్తు ద్వారా వాస్తవాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మేము వదిలిపెట్టం. ఆ పాప పెరిగి పెద్దయ్యే వరకు కూడా నేను స్వయంగా అండగా ఉంటాను. ఈ నేరం వెనుక ఎవరు ఉన్నారు? కుట్ర చేసింది ఎవరు? నేరానికి పాల్పడింది ఎవరు? అనే విషయాలను పూర్తిగా బయటకు తీసుకురావాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.
'వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు మేము కుటుంబం వెంటే ఉంటాం. ఆ కుటుంబాన్ని ఒంటరిగా వదిలిపెట్టం. పోలీసు దర్యాప్తు నిష్పక్షపాతంగా సాగాలి. ఈ ఘటన వెనుక అసలు నిజాలు, బాధ్యులు, సూత్రధారులు ఎవరైనా వారిని బయటకు తీసుకురావాలి" అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# అనుమతుల్లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి!

- డీఈఓకు తెలుగు యువత ఫిర్యాదు
- అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై కొరడా ఝుళిపించాలి: కొంగర ప్రభాకర్



హనుమకొండ, నేటిధాత్రి:
హనుమకొండ నగరంలో ప్రభుత్వ అనుమతులు, అగ్నిమాపక భద్రతా అనుమతులు, విశాలమైన క్రీడా మైదానాలు వంటి కనీస నిబంధనలు పాటించకుండా రాజకీయ పలుకుబడితో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తు న్నారని ఆరోపిస్తూ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొంగర ప్రభాకర్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నిబంధనలు పాటించకుండా పాఠశాలలు నిర్వహిస్తూ పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

### అధికారుల తీరుపై ఆగ్రహం

కొంతమంది మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలతో కుమ్మక్కై నిబంధనల ఉల్లంఘనలను పట్టించుకోవడం లేదని కొంగర ప్రభాకర్ ఆరోపించారు. విద్యార్థుల భద్రత, తల్లిదండ్రులపై ఆర్థిక భారం వంటి అంశాలను అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.

### పెద్ద ఎత్తున ఉద్యమం

అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో తెలుగు యువత ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ప్రభాకర్ హెచ్చరించారు.
కార్యక్రమంలో తెలుగు యువత ప్రతినిధులు పూజారి రాజేష్‌గౌడ్, గోల్కొండ చిన్నా ముదిరాజ్, రేవూరి రాజేందర్‌రెడ్డి, ఎలాగొండ రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999